ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివి

● ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి



సాయిరెడ్డి దంపతులను సన్మానిస్తున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట అర్బన్, జూలై 21 : ఉపాధ్యాయులు సమాజానికి చేస్తున్న సేవలు వెలకట్టలేనివని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. చివ్వెంల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పని చేసి ఉద్యోగ విరమణ పొందిన తీకుళ్ల సాయిరెడ్డి సన్మాన సభను ఆదివారం జిల్లా కేంద్రంలోని త్రివేణి ఫంక్షన్‌హాల్లో నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజాన్ని మేల్కొల్పేది ఉపాధ్యాయుడే అని, సాయిరెడ్డి అటువంటి వృత్తిలో రాణించడం అభినందనీయమన్నారు. అనంతరం సాయిరెడ్డిని శాలువాలు పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, తీకుళ్ల శ్రీనివాస్‌రెడ్డి, సైదారావు, వేణుగోపాల్ రావు, అచ్యుతరామశర్మ, సత్యనారాయణ, నాగిరెడ్డి, బెల్లంకొండ రామ్మూర్తి పాల్గొన్నారు.

ఫొటో, వీడియోగ్రాఫర్స్ యూనియన్ కార్యవర్గం ఎన్నిక

యూనియన్ అధ్యక్షుడిగా ఎన్నికైన బుచ్చిబాబును సన్మానిస్తున్న ఫొటోగ్రాఫర్లు

నేరేడుచర్ల, జూలై 21 : మండల ఫొటో, వీడియోగ్రాఫర్స్ యూనియన్ కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన సంఘం సమావేశంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షుడిగా పంగ బుచ్చిబాబు, ప్రధాన కార్యదర్శిగా మచ్చ సునీల్, ఉపాధ్యక్షులుగా రాపోలు సురేశ్, సందీప్ ఎన్నికయ్యారు. సమావేశంలో సంఘం జిల్లా సలహాదారుడు ఉద్దోజు శ్రీనివాసచారి, గౌరవాధ్యక్షుడు చందమల శ్రీరాములు, మాజీ అధ్యక్షుడు బాల స్వామి, ఫొటో గ్రాఫర్లు పాల్గొన్నారు.

ఆర్టీసీ పరిరక్షణకు కార్మికులు ఏకం కావాలి

● ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి అప్పారావు

సమావేశంలో మాట్లాడుతున్న అప్పారావు

కోదాడ టౌన్21: ఆర్టీసీ పరిరక్షణకు కార్మికులు ఏకం కావాలని ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ఉపప్రధాన కార్యదర్శి అప్పారావు పిలుపునిచ్చారు. ఆదివారం ఏఐటీయూసీ కార్యాలయంలో నిర్వహించిన యూనియన్ కోదాడ డిపో సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాలకులు కార్మికుల సమస్యలపై సానుకూలంగా లేరని, అందుకే పోరాటాల ద్వారానే వాటిని పరిష్కరించుకోవాలని సూచించారు. సమావేశంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.రెడ్డి, మేకల శ్రీనివాస్ రావు, వెంకటయ్య, రాజు, జీవీ స్వామి, ఎల్. రాజశేఖర్, ఎస్‌కే లతీఫ్, శ్రీనివాస్, హరి, సుజాత, ఎస్‌కే మీరా పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి : సీపీఐ

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మగాని ప్రభాకర్

బొడ్రాయిబజార్, జూలై 21 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల హామీలు అమలు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మగాని ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ధర్మభిక్షం భవన్‌లో నిర్వహించిన పార్టీ పట్టణ కమిటీ సమావేశంలో జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లుతో కలిసి మాట్లాడారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాసే విధానాలను విడనాడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. ఆగస్టు 3న జరిగే జిల్లా నిర్మాణ విస్తృత కౌన్సిల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన, రాష్ట్ర సమితి సభ్యురాలు అనంతుల మల్లేశ్వరి, సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, నాయకులు బొమ్మగాని శ్రీనివాస్, ప్రభాకర్, దీకొండ శ్రీను, రాజారామ్ పాల్గొన్నారు.

నడిగూడెంలో గ్రామ పంచాయతీ బోర్లకు మరమ్మతులు

నడిగూడెం, జూలై 21: మండల కేంద్రంలో తాగు నీటి ఎద్దడి లేకుండా చూసేందుకు గానూ గ్రామంలో చెడిపోయి ఉన్న బోర్లకు ఆదివారం పంచాయతీ సిబ్బంది మరమ్మతులు చేపట్టారు. వర్షాకాలంలో నీటిని అందించేందుకు బోర్లకు మరమ్మతులు చేపట్టినట్లు సిబ్బంది తెలిపారు.

విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలి

● బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ వెంకన్న

చివ్వెంల, జూలై 21 : రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ జంపాల వెంకన్న ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్య సంక్షోభంలో ఉందని పలు నివేదికలు సూచిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో, వసతి గృహాల్లో మౌళిక వసతులు కల్పించకపోవడం దారుణమని పేర్కొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాకుటుంబం అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మలిపెడ బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యానమ్మదికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిష్టర్ తనఖా యేయించుకొని **బానవత్ ఆలియాస్ బానోతు వెంకన్న,** తండ్రి: (లేటు) **సూర్య** వయస్సు : 64సం॥లు, నివాసం: పెద్దనెమిల గ్రామం, కొత్తతండ, నూతనకల్లు మండలం, సూర్యాపేట జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి బప్పలు చార్జీలు, క్లెయిములు,తనఖాలుఅగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 8 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: జిల్లా రిజిస్ట్రారు నల్లగొండ, సబ్ రిజిస్ట్రారు సూర్యాపేట వారి జ్యూరిస్ డిక్షన్‌లోను, జిల్లా పరిషత్ సూర్యాపేట, మండల పరిషత్ నూతనకల్లు, పెద్దనెమిల గ్రామపంచాయితీ బోర్డు, కొత్త తండ గ్రామ పరిధిలోనిగల ఇంటి నెంబరు :1-27లో గల దాని విస్తీర్ణము : 226-00 చ॥గ॥ సరియగు 188.96 చ॥మీ॥,డాక్యుమెంట్ నెం. 8092/2024, స్థలములో కట్టుబడి ఆర్.సి.సి విస్తీర్ణము : 350-00 చ॥అ॥, (ఆర్‌సిసి) గా నిర్మించబడి నటువంటి ఇల్లు కట్టుబడి వయస్సు : 15సం॥లు కలిగి రెసిడెన్షియల్ ఏరియాలోని యుండి ఈ దిగువ హద్దులు కలిగి యున్నది.(అవిభక్త 2/3వ వంతు వాటా స్థల విస్తీర్ణము:150.66 చ॥గ॥లు ఇల్లు కట్టుబడితో యుక్తముగా) ఉన్న ఆస్తికి హద్దులు: **ఉత్తరము :** గుగులోతు రాము గారి స్థలము, **దక్షిణము:** జి.పి. రోడ్డు మరియు బానోతు కిషన్ కిషన్ గారి ఇల్లు, **తూర్పు:** హనుమంతు గారి ఇల్లు, **పడమర :** తేజావత్ సురేష్ గారి స్థలము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

OLD AGE HOME
★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325766-All

PLOT FOR SALE
★YTDA Final Approved 92 Acres Mega Venture @ Bhuvanagiri Town Open Plots for Sale. Opp: Viver Hotel & Collectorate Building 100, 60, 40, 30 All CC Roads & Beautiful Parks, Avenue Plantation, Bank Loans AVL. 9949997199 / 9440415567 / 9866863131.
NT-327685

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | రామన్నపేట : 9182777638

భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి

● సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు

బొడ్రాయిబజార్, జూలై 21 : వ్యాస మహర్షి జయంతి గురు పౌర్ణమిని ఆదివారం సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. జిల్లా కేంద్రంలోని సాయిబాబా దేవాలయం, జమ్మిగడ్డలోని దత్తసాయి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయిబాబాకు అభిషేకాలు, హారతి ఇచ్చారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి స్వామి వారిని దర్శించుకొని పూజలు చేశారు. మహిళలు సామూహిక సాయి సత్యవ్రతాలు ఆచరించారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కర్నాటి రవి, అర్చకులు వలివేటి విశ్వేశ్వరశర్మ, గంగాధరశర్మ, దత్త సాయి ఆలయ కమిటీ అధ్యక్షుడు రవీందర్ బాబు, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

సూర్యాపేటలో పూజల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

ప్రత్యేక అభిషేకాలు, పూజలు

నేరేడుచర్ల : గురుపౌర్ణమి సందర్భంగా హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేళ్లచెర్వు, గరిడపల్లి సాయి ఆలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేపట్టారు. నేరేడుచర్లలోని అన్నపూర్ణ విశ్వేశర ఆలయ ప్రాంగణంలోని సాయిబాబా దేవాలయంలో పూజారులు రవి, ఉగ్రదండి శివప్రసాద్ శర్మ అభిషేకాలు నిర్వహించారు.

కోదాడ నియోజకవర్గంలో..

కోదాడటౌన్ /నడిగూడెం : కోదాడ పట్టణంలోని ఆజాద్ నగర్ 29వ వార్డులోని సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి వేడుకలను సత్యసాయి సేవా సమితి నిర్వాహకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి పంచామృతాభిషేకాలు, అర్చనలు, హారతి నివేదన, తీర్థొక్క పూలతో అలంకరణ, పల్లకీ సేవ చేపట్టారు. నడిగూడెం మండల కేంద్రంలోని సాయి ఆలయంలో పూజలు చేశారు. తెలుగు ఉపన్యాసకుడు శ్రీపాద రామచంద్రయ్య సత్సంగ పూర్ణిమ కార్యక్రమాన్ని నిర్వహించారు. సత్యసాయి సేవా సమితి కన్వీనర్ యోగానందరావు, నాగు బండి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



కోదాడ సాయిబాబా ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



నేరేడుచర్ల సాయి ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు

రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలి

● బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్లయ్య

నూతనకల్, జూలై 21 : రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు అనేక నిబంధనలు పెట్టి రైతులను మోసం చేస్తున్నదని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం పెట్టిన నిబంధనలతో అనేక మందికి రుణమాఫీ వర్తించలేదన్నారు. దాంతో రైతులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. రైతులకు రుణమాఫీ చేసే ఉద్దేశం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంటే ఎలాంటి నిబంధనలు లేకుండా, విడుతల వారీగా కాకుండా ఒకేసారి రూ.2 లక్షల వరకు రుణాలన్నీ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ సర్పంచ్ చూడి లింగారెడ్డి, నాయకులు గాడ్డుల లింగరాజు, బత్తుల విద్యాసాగర్, మొగళ్ల వెంకన్న, మహేశ్వరం మల్లిఖార్జున్, ఇమ్మారెడ్డి రవి, ఉప్పుల వీరుయాదవ్, మూరగుండ్ల సైదులు, మొరిగాల మహేశ్, కోత్వాల మహేశ్, బొడ్డుపల్లి సతీశ్, నరేశ్, యాదగిరి పాల్గొన్నారు.

రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలి : ఏఓ

నేరేడుచర్ల/మద్దిరాల, జూలై 21 : కొత్తగా పట్టాదారు పాస్‌పుస్తకాలు అందుకున్న రైతులు రైతు బీమా కోసం అగస్టు-5 లోపు దరఖాస్తు చేసుకోవాలని నేరేడుచర్ల, మద్దిరాల మండల వ్యవసాయ అధికారులు జావిద్, వికాస్‌పాటిల్ సూచించారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జూన్ 28 వరకు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకం వచ్చిన 18 నుంచి 59 సంవత్సరాల లోపు వయసున్న రైతులు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని తెలిపారు. దరఖాస్తుతో పాటు పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ జత చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. గతంలో రైతుబీమాలో నమోదు చేసుకొన్న రైతులు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు.

అక్రమంగా తరలిస్తున్న గుట్కా ప్యాకెట్ల పట్టివేత

పోలీసులు పట్టుకున్న గుట్కా ప్యాకెట్లు చూపుతున్న ఎస్ఐ రామాంజనేయులు

మఠంపల్లి, జూలై 21 : ఆంధ్రా ప్రాంతం నుంచి అక్రమంగా తరలిస్తున్న గుట్కా ప్యాకెట్లను ఆదివారం పట్టుకున్నట్లు ఎస్ఐ రామాంజనేయులు తెలిపారు. నేరేడుచర్లకు చెందిన షేక్ నజీర్ పిడుగురాళ్ల నుంచి బైక్‌పై రూ.50వేల విలువైన నిషేధిత గుట్కాలను తీసుకొస్తుండగా జాన్‌పహాడ్ బైపాస్ రోడ్డులో పట్టుకున్నట్లు పేర్కొన్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. గుట్కాలు, సారాయి, గంజాయి వంటివి తరలించినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తుల అరెస్ట్

వివరాలు వెల్లడిస్తున్న సీఐ చరమందరాజు, ఎస్ఐ రవీందర్‌నాయక్

నేరేడుచర్ల, జూలై 21 : నేరేడుచర్ల పట్టణంలో గంజాయి విక్రయిస్తున్న, కొనుగోలు చేస్తున్న ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు తెలిపారు. ఆదివారం హుజూర్‌నగర్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడించారు. పట్టణంలోని మల్లికార్జున రైస్‌మిల్లు సమీపంలోని వెంచరల్లో గంజాయి విక్రయిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు ఎస్ఐ రవీందర్‌నాయక్ దాడులు నిర్వహించారు. ఆ సమయంలో గంజాయి విక్రయిస్తున్న, కొనుగోలు చేస్తున్న ఐదుగురిని అరెస్ట్ చేశారు. వారి నుంచి 100 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. నల్లగొండ జిల్లాలోని యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో పని చేయడానికి వచ్చిన బీహార్‌కు చెందిన రాంచంద్ర మహార్(46), ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన సునిల్ ప్రసాద్(20), మేళ్లచెరువు మండలంలోని హేమ్లా తండాకు చెందిన ధరావత్ ముఖేశ్(28), పాలకవీడు మండలంలోని మీగడంపాడు తండాకు చెందిన మాళోతు సంతోశ్(22), మఠంపల్లి మండలంలోని మచ్చా తండాకు చెందిన రూపావత్ సాయికుమార్(19)ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చినట్లు తెలిపారు. ఎస్ఐతో పాటు ఏఎస్ఐ సైదులు, సిబ్బందిని సీఐ అభినందించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చాలి

● బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీలతారెడ్డి

గరిడేపల్లి, జూలై 21 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్లా శ్రీలతారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. అర్హులకు రేషన్ కార్డులు, రైతుభరోసా, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. వాటిని నెరవేర్చే వరకు పోరాడుతామన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పోకల వెంకటేశ్వర్లు, మండలాధ్యక్షుడు నర్సింగ్ అంజయ్య, నాయకులు మేకల వెంకటేశ్వర్లు, జనిగెల వెంకటేశ్వర్లు, పొలిశెట్టి అంజయ్య పాల్గొన్నారు.

చినుకు పడితే చిత్తడే

● బురదమయంగా ఎంపీడీఓ కార్యాలయ ఆవరణ

బురదమయంగా మారిన నేరేడుచర్ల మండల పరిషత్ కార్యాలయ ఆవరణ

నేరేడుచర్ల, జూలై 21 : గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యాన్ని మెరుగుపర్చే పనులను నిత్యం పర్యవేక్షించే మండల పరిషత్ కార్యాలయమే చిత్తడిగా మారుతున్నది. చిన్నపాటి వర్షానికే బురదమయంగా మారుతుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నేరేడుచర్లలో తాసీల్దార్, మండల పరిషత్ కార్యాలయాలు ఒకే ఆవరణలో ఉన్నాయి. తాసీల్దార్ కార్యాలయ ఆవరణలో సీసీ వేశారు. కానీ మండల పరిషత్ ఆవరణను మాత్రం అలాగే వదిలేశారు. దాంతో ఆవరణ మొత్తం గుంతల మయంగా మారింది. దాంతో చిన్నపాటి వర్షం వచ్చినా గుంతల్లో నీరు నిలిచి బురదమయంగా మారుతున్నది. పలు గ్రామాల ప్రజలు, గ్రామ కార్యదర్శులు , ప్రజా ప్రతినిధులు, నాయకులు ప్రతి నిత్యం కార్యాలయానికి పనులు నిమిత్తం వస్తుంటారు. బురద కారణంగా వారు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని కార్యాలయ ఆవరణలో సీసీ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

సాగర్ ఎడమ కాల్వపై హెచ్చరిక బోర్డులు

నాగార్జునసాగర్ ఎడమ కాల్వపై రామాపురం వద్ద ఏర్పాటు చేసిన హెచ్చరిక బ్యానర్

నడిగూడెం, జూలై 21 : మూడు రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రామాపురం వద్ద నాగార్జునసాగర్ ఎడమ కాల్వకట్టపై రైతులు వెళ్లకుండా ఎన్ఎస్పీ అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుడడంతో కాల్వ కట్టపై ప్రమాదాలు జరిగే అవకాశం ఉండడంతో ట్రాక్టర్లు, బైక్‌లపై రైతులు వెళ్లకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. వర్షాల పట్ల రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

చదరంగంలో సూర్యాపేట విద్యార్థుల ప్రతిభ

బహుమతులు గెల్చుకున్న రమ్య, దీక్షిత్, తన్వీర్

బొడ్రాయిబజార్, జూలై 21 : నల్లగొండ చెస్ అసోసియేషన్, కేంద్ర విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన చదరంగ పోటీల్లో సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు మాస్టర్ ఎడవెల్లి అనిల్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ 15 విభాగంలో రమ్య మొదటి స్థానం, లుగ్నా తన్వీర్ రెండో స్థానంలో, బాలుర విభాగంలో మహేశ్వరపు దీక్షిత్ మొదటి స్థానంలో నిలిచి బహుమతులు అందుకున్నట్లు పేర్కొన్నారు. చదరంగంలో బహుమతులు గెలుచుకున్న బాల బాలికలను పలువురు అభినందించారు.

ప్రతి ఒక్కరూ లేబర్ కార్డులు తీసుకోవాలి

● తాపీ పనివార్ల సంఘం డివిజన్ అధ్యక్షుడు శ్రీను

సమావేశంలో మాట్లాడుతున్న రెబల్ శ్రీను

బొడ్రాయిబజార్, జూలై 21 : భవన నిర్మాణ కార్మికులు లేబర్ కార్డు తీసుకోవాలని తాపీ పనివార్ల సంఘం డివిజన్ అధ్యక్షుడు వల్దాస్ శ్రీను కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పనిచేసే ప్రదేశాల్లో ప్రమాదం జరిగితే సంఘం తరపున ఆర్థిక సాయం అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. సమావేశంలో సంఘం గౌరవాధ్యక్షుడు గుత్తి నగేశ్, ప్రధాన కార్యదర్శి కోట శ్రవణ్, ఉపాధ్యక్షుడు ఇరుగుదిండ్ల అంజయ్య, సహాయ కార్యదర్శి కుంచం రవి, కోశాధికారి పోలగాని భిక్షం, సభ్యులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీలో రేషన్‌కార్డు నిబంధన తొలగించాలి

● సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మల్లు నాగార్జున్‌రెడ్డి

బొడ్రాయిబజార్, జూలై 21 : రైతు రుణమాఫీలో రేషన్‌కార్డు నిబంధన తొలగించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రేషన్ కార్డు, పట్టాదారుపాస్ పుస్తకం నిబంధనలతో అనేక మంది రైతులు రుణమాఫీకి అర్హత కోల్పోతారని పేర్కొన్నారు. ప్రభుత్వం జీఓలో పేర్కొన్న నిబంధనలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని, బ్యాంకుల్లో అప్పు ఉన్న రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఎం జిల్లా నాయకులు నెమ్మాది వెంకటేశ్వర్లు, యాదగిరిరావు, కోట గోపి, మట్టిపల్లి సైదులు, చెరుకు యాకలక్ష్మి పాల్గన్నారు.

తిరుమలగిరిలో నేడు జాబ్ మేళా

తుంగతుర్తి, జూలై 21 : నిరుద్యోగ యువతీ యువకులకు సోమవారం మండల కేంద్రంలోని సరస్వతి డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సూర్యాపేట మేనేజర్ భరత్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ సంస్థలో బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్, మేనేజర్ పోస్టులకు ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులైన 22 నుంచి 35 సంవత్సరాల లోపు వారు అర్హులని, ఎగ్జిక్యూటివ్‌కు నెలకు రూ.18వేలు, మేనేజర్‌కు రూ. 25వేల వేతనం చెల్లిస్తారని పేర్కొన్నారు. ఆసక్తిగల వారు ఉదయం 11 గంటలకు నిర్వహించే ఇంటర్వ్యూకు బయోడేటా, ఆధార్‌కార్డు, విద్యార్హత సర్టిఫికెట్ జిరాక్స్, ఫొటోలతో హాజరు కావలని సూచించారు. వివరాలకు సెల్ : 9110549902, 9966264936 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

శివప్రసాద్ కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న మిత్రులు

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

అర్వపల్లి, జూలై 21 :మండలంలోని జాజిరెడ్డిగూడెం జడ్పీహెచ్ ఎస్‌లో 1988-89 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థి మోత్కూరి శివప్రసాద్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న అతడి మిత్రులు ఆదివారం గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ.27వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు యోగాచార్య, పగిళ్ల సైదులు, ధర్మారావు, వెంకన్న, నాగరాజు, సోమయ్య, శ్రీనివాస్, వెంకట్, వెంకటేశ్వర్లు, హరిబాబు, వీరయ్య, రవీందర్, అర్చకులు మోత్కూరి రాజుశర్మ, వెంకన్న శర్మ పాల్గొన్నారు.

చోరీకి పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

నిందితుడి నుంచి స్వాధీనం చేసుకున్న నగలను చూపుతున్న డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, సీఐ రాము

కోదాడ రూరల్, జూలై21: చోరీలకు పాల్పడుతున్న వ్యక్తిని కోదాడ పట్టణ పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ ఎం.శ్రీధర్‌రెడ్డి వివరాలను వెల్లడించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం, మామకన్ను గ్రామానికి చెందిన సయ్యద్ అల్తాఫ్ కొంత కాలంగా కొత్తగూడెం జిల్లా పాల్వంచ పోలీసుస్టేషన్ పరిధిలో ఆరు ఇండ్లల్లో, కోదాడ పట్టణంలోని మూడు ఇండ్లల్లో చోరీకి పాల్పడ్డాడు. తాను దొంగిలించిన నగలను అమ్మేందుకు ఆదివారం కోదాడలోని గోల్డ్‌షాపు బజారుకు వచ్చాడు. అక్కడే వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు అతడిని అనుమానించి అదుపులో